క్లుప్తంగా

సారికంద సాగుకు సిద్ధం



లక్ష్మీనర్సుపేట వద్ద సారికంద పంట వేసేందుకు సిద్ధం చేసిన రైతులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని వంశధార నదీ తీర గ్రామాల్లో కాయగూరల్లో దుంప జాతికి చెందిన సారికంద సాగుకు రైతులు పొలాలను సిద్ధం చేస్తున్నారు. వంశధార నదీ తీరంలో ఉన్న లక్ష్మీనర్సుపేట, మిరియాపల్లి, బసవ రాజుపేట, పెద్దకోట గ్రామాల్లోని పొలాలను రైతుల నుంచి లీజుకు తీసుకుని సాగు చేస్తున్నామని లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన ఒరియా బ్రహ్మణ రైతులు అశోక్ పాణిగ్రహి, రామ్‌నాథ్ పాణిగ్రహి, తదితరులు తెలిపారు. డిసెంబర్, జనవరి నెలల్లో సారికంద వేసేందుకు పొలాన్ని సిద్ధం చేసి విత్తనాలు వేసుకుంటామన్నారు. జూలై, ఆగస్టు నెలల నాటికి పంట దిగుబడులు అందుతాయన్నారు. పంట పెట్టుబడి కోసం ప్రభుత్వం బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించాలని కోరుతున్నారు.

నేడు హెచ్‌ఎంలకు శిక్షణ

హిరమండలం: ఈ నెల 2వ తేదీన మండలంలోని 59 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలు, ఆయా పాఠశాలల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్‌ఎంసీ) చైర్మన్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంఈఓలు కె.రాంబాబు, బి.గొల్లవాడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ ఉంటుందన్నారు. ఒక ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలలకు డిప్యూటేషన్ వేయడం జరిగిందన్నారు.

దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న డాక్టర్ పద్మావతి, తదితరులు

నరసన్నపేట: పట్టణంలోని ఈశ్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వంద మంది పేదలకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్టు చైర్మన్ మార్పు విజయకుమార్ తెలిపారు. భోజన వసతి కల్పించామన్నారు. విశ్రాంత ప్రభుత్వ వైద్యాధికారి ఎస్.పద్మావతి, న్యాయవాది శ్రీపాద రామకృష్ణ, ఇంజినీర్ కృష్ణ, కాళింగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉప్పాడ పూర్ణారావు, తంగుడు కృష్ణ, ఊణ్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 10 వేల ఆర్థికసాయం



రూ.10 వేలు అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

కొత్తూరు: మండలంలోని కుంటిభద్ర గ్రామానికి చెందిన లారీ క్లీనర్ గొర్లె ఆనందరావుకు ఇటీవల గుండె ఆపరేషన్ జరిగింది. వైద్య ఖర్చుల నిమిత్తం కొత్తూరుకు చెందిన నీలమణి దుర్గా లారీ, వ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.పది వేలను అసోసియేషన్ అధ్యక్షుడు సి.హెచ్.వెంకటరమణ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధులు నాగరాజు, ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పేపర్లతో ప్రయోజనం



మోడల్ పేపర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, యూటీఎఫ్ ప్రతినిధులు

జలుమూరు: యూటీఎఫ్ తయారు చేసిన పదో తరగతి మోడల్ పేపర్లతో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేందుకు ఉపయోగకరంగా ఉండనుందని ఎంఈఓలు బి.మాధవరావు, ప్రసాదరావు అన్నారు. బుధవారం ఎంఈఓ కార్యాలయంలో యూటీఎఫ్ ప్రతినిధులు అందించిన మోడల్ పేపర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రతినిధులు ఎస్.పురుషోత్తం, హర్షవర్ధన్, రాము, మూల రమణ, గిరి, రాజారావు, సంతోష్ కుమార్, సూర్యనారాయణ, రమణ పాల్గొన్నారు.

నిరుపయోగం



తురకపేట బస్ సెల్టర్

ఎల్.ఎన్.పేట: మండలంలోని తురకపేట సెంటర్‌లో ఉన్న ప్రయాణికుల విశ్రాంత భవనం నిరుపయోగంగా ఉంది. ఆరేళ్ల క్రితం రూ.8లక్షల ఖర్చుతో నిర్మించిన విశ్రాంత భవనం లోపలికి వెళ్లేందుకు కూడా వీలు లేకుండా భవనం ముందే చెత్త వేస్తున్నారు. ప్రయాణికులు భవనంలోకి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. విశ్రాంత భవనం పరిసరాలను శుభ్రంచేసి వినియోగంలోకి తీసుకువచ్చేలా చేయాలని స్థానికులతోపాటు పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

నూతన సందడి

నూతన సంవత్సర వేడుకలు మిన్నంటాయి. పల్లె నుంచి పట్టణం వరకు సందడి నెలకొంది. 2024కు వీడ్కోలు పలుకుతూ 2025ను ఆహ్వానించారు. మంగళవారం అర్ధ రాత్రి నుంచే రోడ్లపైకి వచ్చి కేరింతలు కొట్టారు. కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలుకుతూ వీధులను రంగవల్లికలతో ముంచెత్తారు. యువత డాన్సులు, బాణసంచా శబ్దాలతో హోరెత్తాయి. కొత్త సంవత్సరంలో ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ బుధవారం ఉదయం ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. కేకులు కట్ చేసి పంచిపెట్టారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆమదాలవలస: మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.జి సత్యనారాయణ



నరసన్నపేట: విశాఖలో ఉన్న మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ ఆరంగి మురళి, నాయకులు



పాతపట్నం: మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, అభిమానులు



ఆమదాలవలస: మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, నాయకులు



పోలాకి: చీడివలసలో మండల పరిషత్ సలహాదారుడు ముద్దాడ బైరాగినాయుడుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు



సారవకోట: వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు నాయకులు



నరసన్నపేట: తహసీల్దార్ సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు



జలుమూరు: ఎంపీపీ గోపికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు



నరసన్నపేట: కేక్ కట్ చేస్తున్న నమో వేంకటేశాయ కోలాట బృందం



పాతపట్నం: నీలమణి దుర్గ ఆలయంలో క్యూ కట్టిన భక్తులు



పాతపట్నం: జేసీపీఎం చర్చిలో పార్థనలు చేస్తున్న క్రైస్తవులు



కొత్తూరు: పాతపట్నంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కొత్తూరు: గురివిందలపేటలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు



కొత్తూరు: సర్పంచ్ పడాల కృష్ణవేణి, లక్ష్మణరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సచివాలయం సిబ్బంది, పార్టీ నేతలు



ఆమదాలవలస: మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్‌కు కేక్ తినిపిస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్, చిత్రంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, కౌన్సిలర్లు



మెళియాపుట్టి: పెద్ద లక్ష్మీపురంలో ఎంపీపీ రాణా ఈశ్వరమ్మకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు



మెళియాపుట్టి: రామచంద్రాపురంలో జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు



ఎల్.ఎన్.పేట: దబ్బపాడులో మాజీ సర్పంచ్ జక్కి మోహన్‌రావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



బూర్జ: లక్కుపురంలో ఎంపీపీ కర్నేన దీపకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



కొత్తూరు: కొత్తూరులో వైఎస్సార్‌సీపీ నాయకుడు గోగులు వరప్రసాదరావు నాయుడుకు శుభాకాంక్షలు పార్టీ నేతలు



పాతపట్నం: రాష్ట్ర తూర్పుకాపు కుల వైఎస్సార్‌సీపీ విభాగ అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, అభిమానులు



ఆమదాలవలస: వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, కౌన్సిలర్లు



హిరమండలం: ఎంఈఓ రాంబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయులు

అత్యవసరమైతే అవస్థలే!

- ప్రభుత్వ కార్యాలయాల వద్ద కానరాని మరుగుదొడ్లు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా ఉద్యోగులు, సిబ్బంది
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం



సారవకోట తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గోతులకే పరిమితమైన మరుగుదొడ్డి నిర్మాణం



సారవకోట వెలుగు కార్యాలయంలో పూర్తిగా పాడైన మరుగుదొడ్లు

సారవకోట: అత్యవసరమైతే మహిళా ఉద్యోగులు, సిబ్బంది, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నరసన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో మరుగుదొడ్లు కానరావడం లేదు. 2014–19 టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇంటింటికీ మరుగుదొడ్లు ఉండాలని అప్పటి అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చి గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించే ప్రయత్నం చేసింది. మండల స్థాయిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో మరుగుదొడ్లు నిర్మించాలనే ఆలోచనే చేయకపోవడంతో విచాకరం. సారవకోట, జలుమూరు, పోలాకి మండలాల్లో మండల పరిషత్, తహసీల్దార్, వెలుగు, గృహ నిర్మాణశాఖ, పంచాయతీరాజ్, జాతీయ ఉపాధి హామీ పథకాలకు సంబంధించిన కార్యాలయాలున్నాయి. నియోజకవర్గ కేంద్రంలోని వంశధార, రక్షిత మంచినీటి పథకం, ఆర్‌అండ్‌బీ, ఐసీడీఎస్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, చిన్న నీటిపారుదల శాఖ తదితర శాఖా కార్యాలయాలు సైతం అదనంగా ఉన్నాయి. ఈ కార్యాలయాల్లో ఏదో ఒకటి, రెండు చోట్ల తప్ప.. ఇతర శాఖల కార్యాలయాలకు మరుగుదొడ్లు లేకపోవడంతో సంబంధిత కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పలుచోట్ల నీటి సదుపాయం లేని వైనం..

సారవకోట మండలంలో మండల పరిషత్ కార్యాలయానికి తప్ప.. ఇతర ఏ ఒక్క కార్యాలయంలోనూ మరుగుదొడ్లు లేవు. అందులో విధులు నిర్వర్తిస్తున్న మహిళా సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. వెలుగు కార్యాలయాలకు ప్రతిరోజూ ఆయా మండలాల్లోని పలు ప్రాంతాల నుంచి స్వయం శక్తి సంఘాల సభ్యులు, ఆర్గనైజర్లు వస్తుంటారు. అత్యవసర పరిస్థితుల్లోనైనా మరుగుదొడ్లు వినియోగించేందుకు అవకాశం లేక నానా అవస్థలు పడుతున్నారు. మరుగుదొడ్లు ఉన్న కొన్ని కార్యాలయాలకు అయిన తగిన నీటి సదుపాయం లేకపోవడంతో వాటి వినియోగం సైతం అంతంత మాత్రంగానే ఉంది. దీనిపై సరైన కార్యాచరణ చేసే దాఖలాలు సైతం ఆయా మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టే దాఖలాలు కన్పించడం లేదు. ఇప్పటికే పలు కార్యాలయాల్లో మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. రానున్న కాలంలో వీరి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున్న మరుగుదొడ్లు లేకపోవడంతో వీరు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టి సారించి మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

ప్రభుత్వ కార్యాలయాలలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తే నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

– పి.మోహన్‌కుమార్, ఎంపీడీఓ, సారవకోట

క్యాలెండర్ల ఆవిష్కరణ



సరుబుజ్జిలి: సీఆర్పీ ఫెడరేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు



హిరమండలం: సీఆర్పీ ఫెడరేషన్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ రాంబాబు

సరుబుజ్జిలి: సీఆర్పీ ఫెడరేషన్ (క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్) 2025 క్యాలెండర్‌ను ఎంఈఓలు డి.బాలరాజు, కె.శ్రీనివాసరావు బుధవారం మండల రిసోర్స్ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ పైడి మురళీకృష్ణ, సీఆర్పీలు బెండి చిన్నారావు, రోహిణి, చిరంజీవి, రామినాయుడు, ఎమ్మార్సీ సిబ్బంది గోవింద, రమణ, తారక్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హిరమండలంలో..

హిరమండలం: ఏపీ సీఆర్పీ ఫెడరేషన్ క్యాలెండర్, డైరీని స్థానిక ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణంలో ఎంఈఓ కె.రాంబాబు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు గోవిందరావు, ధనుంజయరావు, చందరరావు, శ్రీదేవి, ఐఈఆర్‌టీ ఉపధ్యాయుడు సీతంనాయుడు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

నరసన్నపేటలో..

నరసన్నపేట: ఏపీటీఎఫ్ (1938) ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, వాల్ పోస్టర్‌ను ఎంపీపీ ఆరంగి మురళి, సంఘం నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు రాందాసు, జి.జోగారావు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఏపీటీఎఫ్ ప్రతినిధులు

కమ్ముకున్న పొగ మంచు



ఈ చిత్రం ఏబీ రోడ్డుపై దట్టంగా కురుస్తున్న పొగ మంచు. అపరాలతోపాటు వాణిజ్య పంటలపై పొగ మంచు పగ పట్టింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న పొగ మంచు కారణంగా పంటలకు నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉదయం 8 గంటల వరకు మంచు పొరలు వీడకపోవటంతో పంటలకు నష్టం తప్పదని రైతులు చెబుతున్నారు. మంచు కారణంగా అపరాలు, వాణిజ్య పంటలతోపాటు జీడి, మామిడి పూతకు నష్టం జరిగే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఉదయాన్నే పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు మంచు, చలితో ఇబ్బంది పడుతున్నారు.

– ఎల్.ఎన్.పేట

భౌ పెడుతున్నాయ్..



ఈ చిత్రం పాతపట్నం మండల కేంద్రం శివశంకర్ కూడలి వద్ద స్వైర విహారం చేస్తున్న కుక్కల గుంపు. పాతపట్నంలోని కంద్ర వీధి, శివశంకర్ కాలనీ, జుబ్లీ హిల్స్ రోడ్డు, కాపువీధి, బ్రాహ్మణవీధి, అచ్చుతాపురం, కోర్టు జంక్షన్, ఆస్పత్రి జంక్షన్‌లో కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతున్నాయి. చిన్నారులు, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. పాతపట్నం శివశంకర్ కాలనీకి చెందిన ఒకరికి, నీలమణిదుర్గ అమ్మవారి కాలనీలో ఒకరికి చిన్నారులకు బస్టాండ్‌లో రెండు రోజుల కిందట కుక్కలు దాడి చేయడంతో గాయలయ్యాయి. కొరసవాడలో రెండు ఆవులకు కుక్కలు కరిచిన సంఘటనలు జరిగాయి. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

– పాతపట్నం